



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 7 జులై 2025 - పేజీలు 8




# అమరావతి పునర్నిర్మాణం కోసం..
# రెండో విడత భూ సేకరణ

- అంతర్జాతీయ విమానాశ్రయము నిర్మాణం
- రెండో విడతలో మొత్తం 44,000 ఎకరాలు
- ప్రాథమికంగా 20,494 ఎకరాల సేకరణ
- సీఆర్‌డీఏ అనుమతి
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 13 గ్రామాల్లో సేకరణ

**అమరావతి పునర్ నిర్మాణంలో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండవ దశలో భూ సమీకరణ చేస్తోంది. ఈ భూమిని పలు పనులు చేసేందుకు వినియోగించబోతున్నారు. ఇప్పటికే సిఆర్‌డిఏ అధికారులు అనుమతులు ఇచ్చారు. రెండో విడతలో 44 వేల ఎకరాల భూసేకరణ చేస్తున్నారు. ఇందుకోసం గ్రామాల వారీగా ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేశారు. రైతులను ఒప్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ప్రాథమికంగా 20,494 ఎకరాలలో సేకరించినట్లు తెలుస్తోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 13 గ్రామాల్లో ఈ భూ సేకరణ ఉండబోతోంది. రెండో దశలో సేకరిస్తున్న భూమిలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా ఏర్పాటు చేస్తారు. ఇప్పటికే దీనికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజధానిని అంతర్జాతీయ స్థాయి అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రణాళికను రూపొందించింది...**

**- గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 20,494 ఎకరాల భూసేకరణకు ఆమోద ముద్ర వేసింది. రాజధాని అభివృద్ధి కోసం రెండో విడతలో మొత్తం 44,000 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం భావించి నప్పటికీ, ప్రాథమిక దశలో 20,494 ఎకరాల స్వాధీనానికి ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ (సీఆర్డీఏ) ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం రాష్ట్ర రాజధానిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేం దుకు కీలకమైన అడుగుగా పరిగణించబడుతోంది.

**భూసేకరణ వివరాలు**

సీఆర్డీఏ ఆమోదించిన ఈ భూసేకరణ ప్రక్రియ గుంటూరు మరియు పల్నాడు జిల్లాల్లోని పలు గ్రామాల్లో జరగనుంది. ఈ ప్రాంతంలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీల ఏర్పాటు కోసం భూమి సేకరణ అవసరమని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం 5,000 ఎకరాలు విమానాశ్రయ నిర్మాణానికి, 2,500 ఎకరాలు స్పోర్ట్స్ సిటీకి, మరో 2,500 ఎకరాలు పరిశ్రమల స్థాపనకు కేటాయించనున్నట్లు సమాచారం.

ప్రస్తుతం ఏడు గ్రామాలు ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌కు అంగీకరించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. అయితే ఈ గ్రామాల పేర్లు మరియు ఆయా గ్రామాల్లో సేకరించే భూమి విస్తీర్ణం గురించి ఖచ్చితమైన సమాచారం సీఆర్డీఏ ఇంకా వెల్లడించలేదు. గతంలో అమరావతి నిర్మాణం కోసం తొలి దశలో 51,000 ఎకరాల భూమిని సేకరించిన నేపథ్యంలో, ఈ కొత్త భూసేకరణ రాజధాని ప్రాంత విస్తరణకు మరింత ఊపునిచ్చే అవకాశం ఉంది.

**గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గ్రామాలు**

గుంటూరు జిల్లాలో అమరావతి మండలంలోని అమరావతి, అత్తలూరు, ధరణికోట, దిడుగు, యండ్రాయి, జూపూడి, కర్లపూడి వంటి గ్రామాలు ఈ భూసేకరణలో భాగం కావచ్చని అంచనా ఉంది. అలాగే పల్నాడు జిల్లాలోని అమరావతి గ్రామం, ఇతర సమీప గ్రామాలు కూడా ఈ ప్రక్రియలో చేర్చబడే అవకాశం ఉంది. అయిత ఈ గ్రామాల్లో ఎన్ని ఎకరాలు సేకరించబడతాయనేది తెలియాల్సి ఉంది. ఎందుకంటే ప్రభుత్వం ఇంకా వివరణాత్మక నోటిఫికేషన్ జారీ చేయలేదు.

**రైతుల ఆందోళనలు మరియు సవాళ్లు**

ఈ భూసేకరణ నిర్ణయం రైతుల నుంచి మిశ్రమ స్పందనలను రాబట్టింది. గతంలో

మిగతా 3వ పేజీలో

- పల్నాడు జిల్లాలో అత్యధికం
- తగ్గుతున్న సహజ ప్రసవాలు
- నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు.180 సిజేరియన్‌లు
- సంపాదన పైనే డాక్టర్ల యావ
- దేశంలోనే నరసరావుపేటలో అధిక సిజేరియన్ రేటు నమోదు

## అవసరం లేకపోయినా
# సిజేరియన్లు..!



**అవసరం లేకపోయినా పల్నాడు జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్ విచ్చలవిడిగా చేస్తున్నారు. దీనిపై సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు. దీంతో సహజ ప్రసవాలకు అవకాశం ఎక్కువగా ఉన్నా డాక్టర్లు కాసుల కోసం కక్కుర్తి పడి సిజేరియన్లు చేస్తున్నారు. దీంతో ఒకనాటికి సహజ ప్రసవాలు జిల్లాలో కనుమరుకుతున్నాయి. ఇలాంటి ఆపరేషన్లు చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న హాస్పిటల్స్‌పై వైద్య ఆరోగ్యశాఖ దుష్టితి పెట్టాల్సిన అవసరం ఉంది. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నెలకు 180 సిజేరియస్ ఆపరేషన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.. కొంతమంది ప్రభుత్వ వైద్యులు ప్రైవేటుగా ప్రాక్టీస్ చేస్తూ ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణులను అవసరమైతే తమ హాస్పిటల్స్ కు రప్పించి సిజేరియన్ ఆపరేషన్ చేస్తున్నట్లు కూడా సమాచారం. ఈ సంస్కృతి పల్నాడు జిల్లాలో ఎక్కువగా విస్తరిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. నరసరావుపేట దేశంలోనే ఎక్కువ సిజేరియన్ రేటును. నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది...** **- పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో అత్యధిక సిజేరియన్ రేటు నమోదు అవుతున్నట్టు తెలుస్తుంది. సహజ ప్రసవాలు కనుమరుగవుతున్నాయి.. అవసరం లేకపోయినా సిజేరియన్ చేస్తూ ప్రైవేట్ వైద్యశాలలు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాయి. నివారించాల్సిన జిల్లా వైద్యాధికారులు లంచాల మత్తులో మునిగిపోయారని అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనివల్ల శిశు మరణాలు

మిగతా 3వ పేజీలో

## వినుకొండలో వైభవంగా
# తొలి ఏకాదశి పండుగ



- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవి దంపతులు
- మెరుగైన సౌకర్యాలు కల్పించిన అధికారులు

3 లో

## గుంటూరు నగరంలో మిషన్ గ్రీన్ అమలు

### వీధి వ్యాపారులకు జోన్లు ఏర్పాటు

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్**



గుంటూరు నగరంలో ఆహ్లాదకరమైన హరిత వాతావరణం అందించడానికి మిషన్ గ్రీన్ అమలు, వీధి వ్యాపారులకు జోన్ల ఏర్పాటు అంశాలపై స్టేక్ హోల్డర్స్, సీనియర్ సిటిజన్స్ సూచనలు, సలహాలు కోసం ఈ నెల 7వ తేదీ(సోమవారం) మధ్యాహ్నం 3:30 గంటలకు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లకు, కార్పోరేటర్లకు, 8వ తేదీ (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, నగరంలోని స్టేక్ హోల్డర్స్, సీనియర్ సిటిజన్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, కార్పోరేటర్లు సమావేశంకు హాజరై తమ సూచనలు అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

## 15 నుండి 18 వరకు చినలింగాయపాలెంలో టి.టీ. డి ధార్మిక కార్యక్రమాలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** హిందూ ధర్మ ప్రచారపరిషత్ టి. టి.డి కార్యక్రమాలలో భాగంగా ఈనెల 15వ తేది నుంచి 18వ తారీకు వరకు ప్రతి రోజు సాయంత్రం 6-30 గం రామాయణం, భాగవతం, భగవద్గీత ల పై నారాయణమూర్తి గారి ప్రవచనాలు, 18వ తేది న ప్రోగ్రామ్స్ నిర్వాహకురాలు అమ్మడు ఆధ్వర్యంలో కుంకుమపూజ జరుగుతుందని ఈ నాలుగు రోజులు సాయంత్రం 6-30 గంటలకు ప్రారంభం అగు కార్యక్రమాలలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చెయ్యాలని ప్రవచనం అనంతరం భజన సంకీర్తన జరుగుతుందని గ్రామంలోని శివాలయం నందు ఈ కార్యక్రమాలు జరుగుతాయని స్థానిక నిర్వాహకులు మేడికొండూరు వేంకటరత్తమ్మ తెలిపినారు.

## అఖండ జ్యోతిని వెలిగించిన చీఫ్ విప్ జివి, ఎంపీ లావు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా వినుకొండ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి కొండపై శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అఖండ జ్యోతిని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జివి ఆంజనేయులు నరసరావుపేట, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆదివారం రాత్రి వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖండ జ్యోతిని పూజించడం వలన ప్రజలకు ఎంతో శుభం జరుగుతుందని తెలిపారు. అఖండ జ్యోతిని 1000 కిలోల ఆవు నెయ్యి, 650 మీటర్ల ఒత్తితో ట్రస్ట్ వారు తయారు చేయడం ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. తమిళనాడులోని అరుణాచలం సమీపంలో తిరువణామలై వద్ద 72 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన అఖండ జ్యోతి మాదిరి గత నాలుగేళ్లగా వినుకొండ కొండపై ఏర్పాటు చేయడం ఎంతో విశేషం అన్నారు. అఖండ జ్యోతిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా కొండపైకి తరలిరావడం సంతోషకరమన్నారు. ప్రతి ఏటా తొలి ఏకాదశి పర్వదినం రోజు కొండపై అఖండ జ్యోతి ప్రజ్వలన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడిసిసి చైర్మన్ లిమక్కెన మల్లికార్జునరావు లి కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పౌర నిఘాతోనే నగర సమస్యల పరిష్కారం

### రేట్ పేయర్స్ అసోసియేషన్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం ఎదుర్కొంటున్న త్రాగునీటి, పారిశుధ్య సమస్యలకు పరిష్కారం పౌర నిఘాతోనే సాధ్యమని ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 6వ తేదీ ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశం సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఓరుగంటి నారాయణరెడ్డి ప్రసంగిస్తూ స్వర్గీయ ఎస్. వి. ఎల్. నరసింహారావు ప్రధమ గుంటూరు నగర లోక్ సభ సభ్యుని నేతృత్వంలో ది గుంటూరు సిటీ మున్సిపల్ రేట్ పేయర్స్ 1955 లో ప్రారంభమైందని తెలిపారు. గత 3 సంవత్సరాలుగా గుంటూరు నగరంలో గల 62 మంచినీటి ట్యాంకులను నిశితంగా పరిశీలించి ట్యాంకులలో పేరుకు పోయిన మురికిని తొలగించడంలో రేట్ పేయర్స్ అసోసియేషన్ విశిష్ట కృషి చేసిందన్నారు. దాదాపు 30కి పైగా నీళ్ల ట్యాంకులలో పేరుకు పోయిన టన్నుల కొద్ది మురికిని అధికార బృందం సహకారంతో తొలగించడం గర్వ కారణమన్నారు. గుంటూరు నగరంలో 1975 మంది పారిశుధ్య కార్మికులు, 57 ట్రాక్టర్లు ఉన్నప్పటికీ పారిశుధ్య సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. 2 లక్షల 80 వేల నివాస గృహాలకు మంచినీటి సరఫరా నగరపాలక సంస్థ చేస్తుందని, 62 వాటర్ ట్యాంకులను నిరంతరం పరిశుభ్రంగా ఉంచితేనే స్వచ్ఛమైన నీటిని అందించగలమన్నారు. 200కు పైగా ఉన్న సచివాలయాలను గుంటూరు నగర అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ పటిష్టమైన గ్రీవెన్స్ సెల్ ను రూపొందించి బలోపేతం చేయాలని, గుంటూరు నగర ప్రజలకు టోల్ ఫ్రీ నంబర్ ను అందుబాటులో ఉంచి ,ఫిర్యాదులు స్వీకరించి, సమస్యల పరిష్కారం వైపు దృష్టి సాధించాలన్నారు. వీధి వ్యాపారులకు ప్రత్యేక కూడళ్ళు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం చేస్తున్న కృషిని కొనసాగించాలన్నారు. ప్రతి 350 గృహాలకు పారిశుధ్య కార్మికులను కేటాయించి, వారి వివరాలను గృహ యజమానులకు అందించడం ద్వారా పౌర నిఘా పెరిగి సత్ఫలితాలు వస్తాయన్నారు. మానవత కార్యదర్శి కె. సతీష్ బాబు ప్రసంగిస్తూ ప్రతిరోజు గుంటూరు నగరంలో వీధి వ్యాపారుల నుండి 40 వేల రూపాయలు వసూలు చేస్తున్న వారు, గుంటూరు కార్పొరేషన్ కు కేవలం 2000 రూపాయలు మాత్రమే చెల్లించడం బాధాకరమన్నారు. గుంటూరు నగరంలో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న హోర్డింగ్స్ నుండి సక్రమంగా పన్నులు రాబట్ట లేకపోవడం వలన ఆదాయాన్ని కోల్పోతున్నామన్నారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ప్రసంగిస్తూ గత మూడు సంవత్సరాల లో ఇంటి పన్ను రెట్టింపు అయిందని, దీనికి తగ్గట్టుగా పౌర సేవలు మెరుగవ్వడం లేదని, ప్రతి పౌరుడు ప్రశ్నించే లక్షణాన్ని అలవర్చుకోవాలని హితువు పలికారు. పౌర సంస్థల తో కలిసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా నిర్మాణాత్మక కృషి నగరపాలక సంస్థ చేపట్టాలన్నారు. సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ గుంటూరు నగరంలోని పౌర సంస్థలు రేట్ పేయర్స్ అసోసియేషన్ లో భాగస్వాములుగా మారి నాణ్యమైన పౌర సేవలను సాధించుకునేందుకు కృషి జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరు రమేష్, రేట్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్. అంజిరెడ్డి, సంయుక్త కార్యదర్శి వి. సదాశివరావు, శ్యామల నగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ నేత కనపర్తి రాఘవరావు, విశ్రాంత ఫార్మసిస్ట్ అన్నపూర్ణమ్మ, విశ్రాంత అధ్యాపకులు సూరం నారాయణరెడ్డి, మానవత నేతలు చావా శివాజీ, టి. సుందర రామయ్య, ఎన్. సాంబశివరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ముస్లింల సంక్షేమానికి పెద్ద పీఠ వేసిన కూటమి ప్రభుత్వం


### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ వేసినదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. 39వ డివిజన్‌లో "సుపరీపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం గళ్ళా మాధవి ప్రారంభించారు. గుజ్జనగుండ్ల ఆంజనేయ స్వామి ఆలయం సెంటర్, బొడ్రాయి సెంటర్, మోతాదు సెంటర్, మసీదు వీధి, గుజ్జనగుండ్ల 3వ లైన్ పర్యటించి ప్రజలతో, వివిధ సామాజిక వర్గాల ప్రజలతో ఎమ్మెల్యే మమేకం అయ్యారు. ప్రభుత్వ పాలన తీరును అడిగి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాకతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని కాపు, పద్మశాలి, ముస్లిం, రజకులను వివిధ రకాలుగా ఆదుకుంటుందని, ముస్లిం సోదరుల కోసం హజ్ యాత్ర ఆర్థిక సహాయాన్ని రూ.లక్ష వరకు పెంచడం జరిగిందని, ఇమామ్లు,మౌజన్ లకు గౌరవ వేతనాలు ఇచ్చి, ఆర్థికంగా ఆదుకుంటున్నారని, సామాజికంగా వెనుకబడిన నూర్ బాషాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. ముస్లిం మైనార్టీల్లో అత్యంత వెనుకబడిన వర్గం నూర్ బాషాల సంక్షేమానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రధానమైన 44 దేవాలయాల్లో క్షురకులుగా పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల వేతనాలును పెంచుతూ సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని, వేతనాన్ని రూ.25 వేలుకు పెంచారు. అదేవిధంగా దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ కచ్చితంగా ఆ వర్గం నుంచి ఓ సభ్యుడిని నియమించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని ఇటువంటి అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చిన ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య, నిమ్మల శేషయ్య, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, ఖాదర్ బుడే, మల్లె ఈశ్వర రావు, శోభారాణి, కందిమళ్ల ఈశ్వర్, రఫీ, గౌస్లా, ప్రభుదాస్, జానా సుబ్బారావు, కసుకుర్తి హను మంతురావు, పానకాల వెంకట మహా లక్ష్మీ, శివజ్యోతి, నంది సరస్వతి, రావిపాటి సాయి, సుధారాణి, మీరయ్య, కొండబోయిన శ్రీను, ముత్తినేని రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల వేదిక అమలు

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను నేడు మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అదే సంతోషం.. అదే ఆప్యాయత

- ప్రతి వార్డులో ఎమ్మెల్యే నసీర్‌కు ఘన స్వాగతం
- 10వ వార్డులో పర్యటన
- ప్రభుత్వ పథకాలు గురించి వివరించిన ఎమ్మెల్యే
- ప్రతి ఇంటికి "సుపరిపాలన-తొలి అడుగు" కరపత్రాల పంపిణీ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎక్కడికెళ్లినా అదే ఆప్యాయత, ఎప్పుడు వెళ్ళినా అదే పలకరింపు..ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరిస్తుంటే ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. "సుపరిపాలన - మన ఎమ్మెల్యే తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఆదివారం గుంటూరులోని పదో వార్డులో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తుంటే ప్రతి ఒక్కరూ ఆనందంతో సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్లలో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నామని, అభివృద్ధి అనేది దూరంలో నిలిచిపోయిందని తెలిపారు. ఏడాది కాలంలోనే మా ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు చక్కగా అందుతున్నాయని వివరించారు. అదే సమయంలో అక్కడ పాఠశాల విద్యార్థులు కనిపించడంతో వారితో ఎమ్మెల్యే నసీర్ ముచ్చటించారు. పాఠశాలలో పుస్తకాలు అందించారా? మీకు తల్లికి వందనం డబ్బులు పడిన విషయం తెలుసా? అని వారితో అడిగారు. దీంతో ఆ చిన్నారులు మాకు కొత్త పుస్తకాలు బ్యాగులు ఇచ్చారంటూ ఆనందంగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పింఛన్ల పెంపు, తల్లికి వందనం వంటి పథకాలే కాకుండా రాబోయే రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అందించబోతున్నామని, వచ్చే నెలలో రేషన్ కార్డులు పంపిణీ చేయబోతున్నామని వెల్లడించారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేం దుకు ముందడుగు వేశామని ఆయన వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీరావాలి, గాలి సతీష్ బాబు, రియాజ్, జమీర్, గౌస్, దుర్గాప్రసాద్, హేమంత్ గుప్తా, వెంకటేశ్వరరావు, కిరణ్,సత్యనారాయణ, రమేష్, రామ బ్రహ్మం, రబ్బానీ, అస్గర్, ఆఖని, శేఖర్ బాబు, బాబు, నాగ మల్లిక, గోపి కృష్ణ, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో వైభవంగా తొలి ఏకాదశి పండుగ



**వినుకొండ మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పండుగ సందర్భంగా వినుకొండ కొండపై వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, లీలావతి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన చీఫ్ విప్ జీవి దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ రామలింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకుంటూ స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ వినుకొండ కొండకు చారిత్రక చరిత్ర ఉందన్నారు త్రేతా యుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుడు రామలింగేశ్వర స్వామినీ ఇక్కడ ప్రతిష్టించారని చరిత్ర చెబుతోంది అని చెప్పారు., రావణుడు సీతమ్మవారిని అపహరించుకో వెళుతుండగా జటాయువు ద్వారా రామచంద్ర ప్రభు సీతమ్మ జాడను తెలుసుకున్నాడనే నానుడి ఉంది. అందుకు విన్న కొండగా ప్రసిద్ధిగాంచింది అన్నారు. వినుకొండ రామలింగేశ్వర స్వామి కొండ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఆలయ పునర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ?2 కోట్లు నిధులు ఇచ్చారని చెప్పారు. నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం కు ధన్యవాదాలు తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్మాణం తో పాటు ఘాట్ రోడ్డు నిర్మాణం సంపూర్ణంగా పూర్తి చేస్తామన్నారు. చారిత్రాత్మక చరిత్ర కలిగిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఒక పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్ది ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ఘాట్ రోడ్డు, మెట్ల మార్గం తో పాటు, కొండ చుట్టూ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చరిత్రకు సంబంధించిన దేవతామూర్తుల ప్రతిమలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం ప్రజలందరి భాగస్వామ్యంతో పూర్తి చేస్తామని తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన మునిసిపల్, పోలీస్, దేవాదాయ, వివిధ శాఖల అధికారులను ఆయన అభినందించారు. భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛందంగా సేవలు అందించడంతోపాటు, కొండపై వేలాది మంది భక్తులకు భారీ అన్నదానం, త్రాగునీటి సౌకర్యం, తీర్థ ప్రసాదాలు, తగిన ఏర్పాట్లు చేసి సేవలందించిన స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జి డి సి సి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అమరావతి పునర్నిర్మాణం కోసం రెండో విడత భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి నిర్మాణం కోసం భూమిని సేకరించినప్పుడు, రైతులు తమ భూములకు అనుకున్న ధరలు రాకపోవడంతో నిరాశకు గురయ్యారు. ఇప్పుడు మరో 20,494 ఎకరాల సేకరణ ప్రకటనతో, భూమి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదనంగా కొందరు రాజకీయ నాయకులు ఈ భూసేకరణ వెనుక ఇన్సైడర్ ట్రేడింగ్ ఆరోపణలు చేస్తూ, ప్రభుత్వం పారదర్శకతతో వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులకు సరైన పరిహారం, పునరావాస ప్యాకేజీలు అందించాలని కూడా వారు కోరుతున్నారు.

**ప్రభుత్వ లక్ష్యాలు**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమరావతిని మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, విజయవాడలను కలిపి మెగాసిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం ద్వారా విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.15,000 కోట్ల రుణ హామీ కూడా లభించే అవకాశం ఉందని సమాచారం. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం కోసం 20,494 ఎకరాల భూసేకరణ నిర్ణయం రాజధాని అభివృద్ధిలో కీలకమైన అడుగు అని చెప్పాలి. అయితే గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని గ్రామాల వివరాలు తెలియాల్సి ఉంది. రైతుల ఆందోళనలను పరిష్కరించి, పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియను నిర్వహించడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేయగలదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా రంగాల్లో సరికొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆశిస్తున్నారు.

## అవసరం లేకపోయినా సిజేరియన్లు..!

(మొదటి పేజీ తరువాయి)

సంభవిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ వైద్యశాల పరిస్థితి మరీ దారుణంగా ఉంది పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నెలకు సగటున 180 సిజేరియన్ ప్రసవాలు చేస్తున్నారు. ఆ సమయంలో శిశు మరణాలు, మాతృ మరణాలు సంభవించిన సంఘటనలు ఉన్నాయి. సరియైన పర్యవేక్షణ లేకపోవడం, డ్యూటీ డాక్టర్ల నిర్లక్ష్యం, ప్రభుత్వ డాక్టర్లు తమ సొంత ప్రైవేటు ప్రాక్టీస్ నిర్వహిస్తూ పేషెంట్లను వారి హాస్పటల్లో వద్దకు రావాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అలా రానివారికి నిర్లక్ష్యపు సర్జరీలు చేస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు తెలియజేశారు. పల్నాడు జిల్లా, ముఖ్యంగా నరసరావుపేట, దేశంలోనే అత్యధిక సిజేరియన్ రేటును నమోదు చేస్తోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ( ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ -5) ప్రకారం, రాష్ట్ర సగటు సిజేరియన్ రేటు 42.2శాతం కాగా, పల్నాడు జిల్లాలో ఈ రేటు 48శాతానికి పైగా ఉంది, నరసరావుపేటలో ఇది 60శాతం వరకు ఉన్నట్లు స్థానిక ఆరోగ్య శాఖ నివేదికలు సూచిస్తున్నాయి. ఈ అధిక రేటును తగ్గించి సహజ ప్రసవాలను ప్రోత్సహించేందుకు ఆరోగ్య శాఖ చేస్తున్న కృషి అత్యల్పమని చెప్పాలి.

**ప్రైవేట్ ఆసుపత్రుల ఇష్టారాజ్యం**

ప్రైవేట్ ఆసుపత్రులు ఆర్థిక లాభాల కోసం సహజ ప్రసవాలకు అవకాశం ఉన్నప్పటికీ సిజేరియన్లను ఎంచుకుంటున్నాయి. ఒక్కో సిజేరియన్‌కు రూ.70,000 నుంచి రూ.1 లక్ష వరకు వసూలు చేస్తున్నాయని తీసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫోర్సెప్స్, వాక్యూమ్ డెలివరీ వంటి అసిస్టెడ్ వెజైనల్ బర్త్ (అవీబీ) సాంకేతికతలకు అవసరమైన నైపుణ్యం మరియు సౌకర్యాలు సరిపోవటం లేదు.

**కొరవడిన అవగాహన**

గర్భిణీ స్త్రీలు మరియు కుటుంబ సభ్యులకు సహజ ప్రసవాల ప్రయోజనాలపై తగిన అవగాహన లేకపోవడం ప్రధాన కారణంగా ఉంది . కొందరు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రైవేట్ ఆసుపత్రులకు కమీషన్ల కోసం గర్భిణీ స్త్రీలను పంపిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులపై ఆరోగ్య శాఖ నియంత్రణ మరియు పర్యవేక్షణ బలహీనంగా ఉండటం కారణంగా ఉంది. నరసరావుపేటలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు సగటున 150-200 ప్రసవాలు జరుగుతున్నాయి, వీటిలో 55 నుంచి 60శాతం (అంటే 80-120) సిజేరియన్ ఆపరేషన్లు.2024-25 సంవత్సరంలో జిల్లా ఆసుపత్రిలో మొత్తం 2,400 ప్రసవాలు జరిగితే అందులో 1,400 (58శాతం) సిజేరియన్లుగా నమోదయ్యాయి.

**ప్రభుత్వ చర్యలు**

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి. వీరపాండియన్ ఆధ్వర్యంలో యునిసెఫ్, ఫెర్నాండెజ్ ఫౌండేషన్‌తో కలిసి నిర్వహించిన రెండు రోజుల కార్యశాలలో పల్నాడు జిల్లా నుంచి సీనియర్ ప్రసూతి నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యశాల ఏ వి బి ( అసిస్టెడ్ రీజినల్ బర్త్) సాంకేతికతలపై శిక్షణ ఇచ్చి, మాస్టర్ ట్రైనర్లను తయారు చేయడానికి రూపొందించబడింది. అయితే ఈ శిక్షణలు జిల్లా వ్యాప్తంగా అమలు కావడానికి సమయం పట్టవచ్చు, మరియు ప్రైవేట్ ఆసుపత్రుల సహకారం లేకపోవడం ఒక ప్రధాన సవాలుగా ఉంది. పల్నాడు జిల్లాలో సహజ ప్రసవాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవీబీ సౌకర్యాలను మెరుగుపరచడం, గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన నియంత్రణ మరియు ఆడిట్ వ్యవస్థను అమలు చేయడం వంటి చర్యలు విజయవంతమైతే నరసరావుపేట సహా పల్నాడు జిల్లాలో సిజేరియన్ రేటు తగ్గి, సహజ ప్రసవాల రేటు పెరిగే అవకాశం ఉంది.



## గాజుల అలంకరణలో కనువిందు చేసిన

# శ్రీ మహంకాళి అమ్మవారు

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు ఆదివారం గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసం రెండవ ఆదివారం సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయ పూజారులు గాజులతో అలంకరణ చేయగా భక్తులకు ,మహిళలకు దర్శనమిచ్చారు .భక్తులు మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె. సునీల్ కుమార్, ట్రస్ట్ దేవ భక్తుని రంగప్రసాద్ ,ఆలయ పూజారులు తారకనాథ్ ,సుబ్రహ్మణ్య శర్మ మణిశర్మ, ప్రదీప్ శర్మ , పూజలు నిర్వహించారు .

# సత్తెనపల్లి భవిష్య సంస్థల అధినేత శ్రీధర్ ఆత్మహత్య



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని భవిష్య సంస్థల అధినేత ఐ. శ్రీధర్ ప్రకాశం బ్యారేజీ సమీపంలో కృష్ణా నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆదివారం ఆయన మృతదేహాన్ని కృష్ణా నది నుంచి వెలికి తీసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం తాను ఒక దేవాలయానికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది.ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలే కారణమా.. లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# జే కే ఆర్ ఆధ్వర్యంలో ఏడవ రోజుకు రిలే నిరసన దీక్ష

**- ఎకరానికి కోటి రూపాయలు1250 గజాలు భూమి ఇవ్వాలని డిమాండ్**

**- రైతు కూలీలకు ప్రతి నెలరూ 10 వేలు ఆర్థిక సహాయం చేయాలి**




గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : రాజధాని రైతుల కోసం రిలే నిరసన దీక్ష కార్యక్రమాన్ని గత ఏడు రోజుల నుంచి నిడుముక్కల గ్రామం తాటికొండ మండలం గుంటూరు జిల్లా నందు ఆయన రిల్లే నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన ఆదివారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రైతుల గురించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సెకండ్ ల్యాండింగ్ పూలింగ్ కింద నష్టపోయిన రియల్ ఎస్టేట్ ప్రమోటర్స్ కు నష్టపరిహారం చెల్లించాలని, రైతులకు ఒక ఎకరానికి రూ. ఒక కోటి లేదా గవర్నమెంట్ వాల్యూషన్ ప్రకారం నాలుగు శాతం మరియు 1250 గజాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆయన రిల్లే నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో కూడా ప్రభుత్వం ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రజలకు అనేక పథకాలు చెప్పి రైతులను కూడా మోసం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన కూడా రాజధాని రైతులకు ఎక్కడ కూడా న్యాయం జరగలేదని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క రాజధాని రైతుకు ప్రభుత్వం వెంటనే స్పందించి తగ్గిన నష్టపరిహారం చెల్లించే వరకు నా పోరాటం ఆగదని రిలే నిరసన దీక్ష నిర్వహించడం ఆగదని ఆయన తెలిపారు. ఆ పార్టీ వచ్చినప్పుడు ఈ పార్టీ వచ్చినప్పుడు అనేక రకాలుగా రాష్ట్ర ప్రజలను రైతులను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అన్ని పార్టీలకు మద్దతుగా ఈ రిలే నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో కూడా టిడిపి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేలుకొని రాజధాని రైతులకు తగ్గిన న్యాయం చేయాలని ఏ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు జనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని గత ఏడు రోజుల నుంచి ఈ రిల్లే నిరసన దీక్షలో రైతులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజధాని ప్రాంతం ఎక్కడ ఉంది దానిని ఎక్కడ తెలపాలి కూడా తెలియని పక్షంలో ఆయన పరిపాలన సాగించారని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కావస్తున్నా రైతులకి కూడా ఎక్కడ కూడా న్యాయం జరగలేదని అన్నారు ఆ పార్టీ వచ్చినప్పుడు ఒకసారి ఈ పార్టీ వచ్చినప్పుడు ఇంకోసారి అనేక రకాలుగా ప్రజలకు మాటలు చెప్పి అధికారంలోకి రాగానే వాళ్ల గురించి మర్చి పోతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు తగిన న్యాయం చేసే వరకు నా రిల్లే నిరసన దీక్ష కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు ఆయనకు మద్దతు తెలిపారు.

# ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గుంటూరు, మేజర్ న్యూస్: పేద ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు.ఆదివారం గోరంట్ల రామాలయం వద్ద ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిధిగా ఎపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్ హాజరై శిభిరాన్ని ప్రారంభించారు.ఈ మెగా ఉచిత వైద్య శిభిరం లో సుమారు 430 మంది ప్రజలు వైద్య సేవలు పొందారు.అవసరమైన వారికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి,మందులను ఉచితంగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డేగల ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ గోరంట్ల వాస్తవ్యులైన డాక్టర్ జల్లేపల్లి తేజస్వి పేదలకు సేవ చేయాలనే గొప్ప ఉద్దేశంతో ఈ క్యాంప్ నిర్వహించారని తెలిపారు. సాధారణంగా ఓపి ఫీజు కనీసం వెయ్యి రూపాయల వరకు ఉండే హాస్పిటల్స్ ఉన్న ఈ కాలంలో, ప్రైమ్ హాస్పిటల్ ద్వారా ఈ శిబిరం ద్వారా ఉచితంగా డయాగ్నోసిస్, ఈసీజీ, మెడిసిన్ వంటి సేవలు అందించబడుతున్నాయన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం డాక్టర్ జల్లేపల్లి తేజస్వి మాట్లాడుతూ ఈ రోజు శిబిరంలో గుండె సంబంధిత ఈసీజీ, 2డి ఎకో వంటి టెస్టులు ఉచితంగా చేస్తున్నామన్నారు.2డి ఎకో టెస్ట్ బయట కనీసం 2000 రూపాయల ఖర్చుతో చేస్తారు,కానీ ఇక్కడ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు.బ్లడ్



టెస్టులు కూడా చేస్తున్నామన్నారు.ప్రతి వందమందిలో పదిమందికి హార్ట్ జబ్బులు వస్తున్న నేపథ్యంలో, ముందస్తుగా టెస్టులు చేయించడం అత్యంత అవసరం అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కార్పొరేటర్ ఎర్రంశెట్టి పద్మావతి, నూకవరపు బాలాజీ, ఎర్రంశెట్టి వేణు,రాజేష్ తదితరులు సహకరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు జల్లేపల్లి తేజస్వి,కాసుల సాయి రాజశేఖర్,చెరుకూరి జగదీష్,బడుగు పవన్ కుమార్,గుంటుపల్లి నవీన్,జి.మాధవిలత,పేరం కుప్పుస్వామి,నాయకులూ యర్రగోపు నాగేశ్వరరావు,ఘంటసాల శేఖర్,వై.శ్రీను,యం.బాలు,రాగం సదాశివరావు,బొక్కిసం శివరాం,మేకల బాబురావు,పొన్నెగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా సన్ సిరి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్




గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : సన్ సిరి ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గుంటూరు పేస్ త్రి ఇన్నర్ రింగ్ రోడ్ నందు గోల్డెన్ గేట్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ ను ఏర్పాటు చేసినట్లు కిలారి నాగార్జున సన్ సిరి ప్రాజెక్ట్స్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ రఫీ తెలిపారు. ఆదివారం స్థానిక వెంచర్ నందు అడ్వాన్స్ బుకింగ్ కౌంటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు నగరానికి అతి చేరువలో విశాలవంతమైన మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ముఖ్యంగా అన్ని రకాల విద్యాసంస్థలకు అతి చేరువగా మంచినీటి సదుపాయంతో, 40 ఫీట్ సిమెంట్ రోడ్డు, తారు రోడ్లతో, వాటర్ ట్యాంక్, డ్రైనేజ్, ఎలక్ట్రిసిటీ, పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనతో ఏర్పాటు చేసిన గోల్డెన్ గేట్ వెంచర్ నందు ఫ్లాట్స్, అపార్ట్మెంట్లో అందుబాటు ధరలలో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. గుంటూరు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ వెంచర్ ను సందర్శించి సొంతింటి కలను నిజం చేసుకునేవారు సద్విని చేసుకోవాలని కోరారు.



## మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు
# ఏరోబిక్ నృత్యంలో పాల్గొన్న బాలికలు

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామం లోని బాలికోన్నత పాఠశాల లోని బాలికలు మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఏరోబిక్ వ్యాయాయంలో పాల్గొన్నారు. ఏరోబిక్ వ్యాయామం వలన బరువు తగ్గడానికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని వ్యాయామ ఉపాధ్యాయురాలు. విద్యార్థు నులకు బోధించడంతో బాలికోన్నత పాఠశాలలో క్రమం తప్పకుండా ఏరోబిక్ వ్యాయామంలో పాల్గొంటున్నారు . ఊపిరితిత్తులను బలపరుస్తుందని ,శరీరమంతా ఆక్సిజన్ మరియు సమర్థవంతంగా నిర్వహించడానికి ఏరోబిక్ వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుందనీ విద్యార్థు నులు ప్రతిరోజు ఉల్లాసంగా, ఉత్సాహంగా ,ఉరకలు వేస్తూ ఏరోబిక్ వ్యాయాయంలో పాల్గొనడం విశేషం.

# ఆధ్యాత్మిక మాస పత్రిక ఆవిష్కరణ



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని బాగ్స్ మెమోరియల్ సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో సంఘ స్వరం అనే సంఘ సమాచార, ఆధ్యాత్మిక మాస పత్రికను దైవ జనులు రెవ. జరుగుమల్లి ఇశ్రాయేలు ఆదివారం చర్చ్ ఆవరణలో ఆవిష్కరించారు. ప్రతి నెల విడుదల కానున్న ఈ పత్రికను క్రమంతప్పక సంఘస్థులు చదవాలని అన్నారు. క్రియారూపక విశ్వాసంలో మరింత స్థిరపడతానికి దోహదం చేస్తుందని అన్నారు. బాప్టిస్టు సంఘాల గురించి తెలుసుకోవచ్చని అన్నారు. అనంతరం సంఘ సభ్యుడు, ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుడు గర్నెపూడి సాల్మన్ రాజును కార్యవర్గం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సంఘ కార్యదర్శి కె.ఎం.ఆనిరాజ్, సంయుక్త కార్యదర్శి బంకా కిషోర్ బాబు, కోశాధికారి రవిరాజు, ఉపకోశాధికారి వందన్ కుమార్, కార్యవర్గ సభ్యులు గంగవరపు ప్రసాద్, రాచపూడి జయపాల్, దంతం కుమార్, ఆనందరావు, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడండి

## – జిల్లా ఎస్పీఎస్ సతీష్ కుమార్



గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్: గుంటూరు నగరంలో శంకర్ విలాస్ ఆర్వోబీ పనులు జరుగుతున్న నేపథ్యంలో చేపట్టిన ట్రాఫిక్ మళ్లింపులను ఎస్పీ సతీశ్ కుమార్ ఆదివారం పరిశీలించారు వాహనాల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉండే రహదారులు, ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ మళ్లింపులు వద్ద తగినంత మంది ట్రాఫిక్ సిబ్బందిని కేటాయించి సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమాచార వ్యవస్థతో ప్రణాళిక బద్ధంగా ట్రాఫిక్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఒకటి నెరవేర్చలేదు

## – రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి




తాడేపల్లి ..మేజర్ న్యూస్ (మంగళగిరి : అధికారంలోకి రావడానికి కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఒకటి నెరవేర్చలేదని రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఆదివారం తాడేపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి ఉద్యోగస్తుల చిత్తశుద్ధి లేదని చెప్పారు. ఇచ్చిన తొమ్మిది హామీల్లో ఏది నెరవేర్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సంవత్సరం గడిచిన ఉద్యోగస్తులకు డిఏ, ఐ ఆర్ విడుదల చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులైట్ చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న ప్రకటన అతిగతీలేదని ఎద్దేవా చేశారు. ఆప్కాస్ ను తొలగించి ప్రైవేట్ ఏజెన్సీలను తీసుకురావటాన్ని విరమించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. యాపులు పేరుతో టీచర్లను మానుకోవాలని కోరారు. సెలవు దినాల్లో కూడా డ్యూటీలు వేసి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెరుగైన పిఆర్సి ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థ ను దిగజారిని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేదంటే ప్రజా కోర్టు లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ నాయకులు ఎల్ జమాత్ రెడ్డి, పి అశోక్ కుమార్ రెడ్డి, ఆర్ సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, అనిల్, ఆలీ, కరిముల్లా, ఏ రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగస్తులపై చిత్తశుద్ధి లేదు. ఉద్యోగులకు ఇచ్చిన 9 హామీలలో ఒకటి కూడా నెరవేర్చలేదు. ఉద్యోగులు రోడ్డు ఎక్కాలని ప్రభుత్వం కోరుకుంటు0దా. ప్రభుత్వ ఏర్పడిన సంవత్సరం గడిచిన కనీసం డిఏ, కాని ఐఆర్, గాని విడుదల చేయకపోవడం దారుణం. ప్రభుత్వలో ఉద్యోగస్తుల సమస్యలపై ఇప్పటికైనా దృష్టి పెట్టి జాయింట్ కౌన్సిల్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఉద్యోగుల పెండింగ్ బకాయిలన్నీ ఒక షెడ్యూల్ ప్రకారం ఏర్పాటు ఇవ్వాలి. అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగలను రెగ్యులైజ్ చేయాలి. ఫెన్షనర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు అతిగతి లేదు. ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు ప్రభుత్వ పథకాలు ఇస్తామని చెప్పారు. తల్లికి వందనం కూడా లేదు. ఆప్కాస్ ను తొలగించి ప్రైవేటు ఏజెన్సీలు తీసుకొస్తామంటున్నారు.ప్రైవేటు ఏజెన్సీలతో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. టీచర్ల బదిలీలు సక్రమంగా జరగటం లేదు యాప్ పేరుతో టీచర్లను వేధిస్తున్నారు. సర్వేల పేరుతో సచివాలయ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారు. సెలవు దినాలలో కూడా డ్యూటీలు వేసి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఉద్యోగస్తుల బదిలీల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి బదిలీలు ట్రాన్స్పరెన్సీగా జరగటం లేదు. రేష్నలైజేషన్లో సీనియారిటీ ప్రకారం బదిలీలో అవకాశం కల్పించాలి అలాంటిదేమీ జరగటం లేదు. ఉద్యోగులు మోసపోయిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందనీ అన్నారు . ఫైనాన్స్ మినిస్టర్ సంక్రాంతి కానుక అనీ చెప్పి పోలీసులకు రెండు ఎస్ ఎల్ ఇస్తామని చెప్పారు ఒక సెల్ మాత్రమే ఇచ్చారు పాత భాగాలు ఒకటి కూడా చెల్లించలేదు. పోలీసు వ్యవస్థను దిగజార్చారు ఏదైనా మాట్లాడితే కౌంటర్ కేసులు పెట్టించి మరి వేధిస్తున్నారు. పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయలేదు ఇక మెరుగైన పిఆర్సి ఎప్పుడు ఇస్తారు. ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఇచ్చిన తొమ్మిది హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.తదుపరి పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ ని భారతదేశ ప్రజలు బాబూజీగా పిలిచేవారన్నారు. ఈయన స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని అటు బీహార్లో వెనకబడిన ,నిమ్న వర్గాల నుంచి రాజకీయ వేతగా ఎదిగి పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని, బీహార్ నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిథ్యం వహిస్తూ భారతదేశ రాజ్యాంగం ద్వారా సహక్రమించిన ఆయా వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ ఫలాలు ఆయా వర్గాలకు దక్కే విధంగా కృషి చేయడం ద్వారా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని స్లాగిస్తూ రాజ్యాంగ విలువలను కాపాడిన మహెూన్నత వ్యక్తి బాబు జగజీవన్ రామ్ అన్నారు.భారతదేశ ఉప ప్రధానిగా తన యొక్క పరిపాలన దక్షతో రాజకీయ ముద్రను వేశారని, ఆయన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకి లోబడి కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చాటి చెప్పారు కాబట్టి మనమంతా బాబు జగజ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ భారతదేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు అవుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ బాషా, రాజుపాలెం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఆరిఫ్, ముప్పాళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట ఆనంద్, సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్ రావు, జెట్టి శేఖర్, కోటపాటి సాంబశివరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో
# అత్యంత వైబోపేతముగా తొలి ఏకాదశి

గుంటూరు సిటీ మేజర్ న్యూస్: తొలి ఏకాదశి రోజున విష్ణు సహస్రనామ పారాయణం, విష్ణు అష్టోత్తర శతనామావళి పటనం చేయడం వలన మన ఇంటికి శుభం కలుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యురాలు ఎం.ధనలక్ష్మి అన్నారు. ప్రముఖ దేవాలయాలలో ఒకటైన గోరంట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా దశావతార దేవత మూర్తులకు లక్ష తులసి దళా అర్చన చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఆషాడశుద్ధి ఏకాదశి తొలి ఏకాదశిగా భావిస్తారన్నారు. ఈ ఏడాది 2025లో తొలి ఏకాదశి జులై 6 ఆదివారము వచ్చిందని తెలిపారు. ఈ పర్వదినంతో పాటు చతుర్మాస్య వ్రతం కూడా మొదలవుతుందని, ఇది నాలుగు నెలల్లో శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలో ఉంటారని శాస్త్రాలు పేర్కొంటున్నాయని తెలిపారు. భక్తులందరికీ ఆధ్యాత్మికంగా అత్యంత శుభకార్యాల సమయంగా పరినమిస్తారని తెలిపారు. దాదాపు 200 మంది మహిళ భక్తులు సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేయగా, పదివేల మంది భక్తులు ఆలయాన్నిదర్శించుకున్నట్లు తెలిపారు.



# జునోటిక్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన డాక్టర్ శ్రీరాములు

వినుకొండ మేజర్ న్యూస్ :మానవాళి మరియు జంతువుల ఆరోగ్యమైన జీవనం కోసం జూనోటిక్ వ్యాధులపై అవగాహన పొందడం అవసరమని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీరాములు తెలిపారు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రపంచ పశు సంక్రమిత వ్యాధుల దినోత్సవం అనగా జంతువుల నుండి మనుషులకు మనుషుల నుండి జంతువులకు వ్యాపించే వ్యాధులను జూనోసిస్ వ్యాధులు అంటారు అని అటువంటి జబ్బుల గురించి తెలియజెప్పడానికి ముఖ్యంగా జంతు ప్రేమికులకు వాటి గురించి తెలుసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జూలై 6 కేటాయించారు అని కనుక ప్రతి సంవత్సరం జూలై ఆరో తారీఖున ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అందించు ఉచిత రేబిస్ టీకాలను అందరూ వారి పెంపుడు జంతువులకు వేయించుకోవాలని తెలియపరిచారు 22 కుక్కలకు టీకాలు వేసినట్లు తెలిపారు కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పి4 కమిటీలో ప్రవాస ఆంధ్రులు జంపాల సుబ్బారావు

# ఎంపిక పట్ల పలువురు హర్షం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .స్వర్ణాంధ్ర 2 047 పి 4 కమిటీలో మెంబర్ గా దోస్త్ ప్రతినిధి ప్రవాస ఆంధ్రులు జంపాల సుబ్బారావుని ఎంపిక చేయడం పట్ల ఆదివారం దుగ్గిరాల గ్రామంలోని జంపాల కాంప్లెక్స్ జరిగిన కార్యక్రమంలో పలువురు అభినందించి. ఘనంగా సత్కరించారు. దుగ్గిరాల గ్రామంలో జన్మించి వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడి తన పుట్టిన గడ్డపై మమకారంతో తన గ్రామమును అభివృద్ధి చేసి ప్రక్రియలో. దోస్త్ సంస్థను ఏర్పాటు చేసి సమస్త ద్వారా నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. ప్రతి ఏడాది దుగ్గిరాల గ్రామాభివృద్ధికి పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తూ ,గ్రామంలో పలు ప్రజాప్రయోగ కార్యక్రమాలు నిర్వహిస్తూ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర 2 047 పి ఫోర్ లో మెంబర్ గా ఎన్నిక కాబడిన సుబ్బారావును గ్రామ వాసులు దోస్త్ సభ్యులు సన్మానించి అభినందించారు .. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ స్తులు ,స్నేహితులు ,దోస్త్ సభ్యులు ,అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

## డబల్ ఇంజన్ సర్కార్ అంటున్నారే తప్ప కేంద్రంలో

# నితీష్ కుమార్ చంద్రబాబు కేవలం ప్రేక్షక పాత్రే అని విమర్శ



తాడేపల్లి. మేజర్ న్యూస్.. (మంగళగిరి): జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఏకపక్ష నిర్ణయాలతో ఒంటెద్దు పోకడలతో నియతల వ్యవహరించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి అజెండాతో ముందుకు పోతూ సనాతన ధర్మం పేరుతో బ్రాండ్ అంబాసిడర్ అయ్యారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎజెండాతో పరిపాలన సాగిస్తుంది. మోడీ, అమిత్ షాలు జోడీ దేశానికే పెను ప్రమాదం. కార్పొరేట్ సంస్థలను పెంచి పోషిస్తున్న నరేంద్ర మోడీ. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అప్పులు మాత్రమే ఇచ్చింది. నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాల కాలంలో దేశానికి శకునిల దాపరించాడు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో లక్షల కోట్లు అప్పు చేశారే కానీ ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పట్టణ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్.

## వినుకొండ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో

# బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసిన చీఫ్ విప్ జీవి





వినుకొండ మేజర్ న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వినుకొండ పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు జివి మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం దళిత నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాజీ సర్పంచ్ పాలెపోగు చిన్న బాల గురవయ్య, వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గర్నెపూడి ఈశ్వరయ్య, నూజెండ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టెంపూడి బర్న, 27వ వార్డు కో యూనిట్ ఇంచార్జ్ శ్రీరాముల రాంబాబు, బొల్లాపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కడియం మరియబాబు, వినుకొండ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారివేముల దాసు, నూజెండ్ల మండల తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బిజినేపల్లి బాబురావు, మల్లవరపు ఆదాం, మాసిపోగు మరియాబాబు, మంద యోగయ్య, పెద్దేటి బాల ఆదం, పెద్దిటి రవి, గడ్డిపర్తి నావాకు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో రౌండ్ టేబుల్ సమావేశం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .ఈనెల 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ప్రజాసంఘాల కార్యాలయం వద్ద రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు .సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను అన్యాయం చేస్తుందని అన్నారు .రైతులు పండించిన పంటలుకు, గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యుత్తు చార్జీలు పెంచి పేదలపై పెనుభారం వేస్తున్నారని ,వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి రైతుల. నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. జూలై 9న జరిగే సమ్మెలో అంగన్వాడీలు ,పంచాయతీ కార్మికులు ,భవన నిర్మాణ కార్మికులు, రైతులు ,.కౌ లు రైతులు ,వ్యవసాయ కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి బాలరాజు ,సిపిఐ నాయకులు కరీముల్లా ,వై .స్టాలిన్ ,జి .శ్రీనివాసరావు ,వై. బ్రహ్మేశ్వర రావు , ఎం. నాగమల్లేశ్వరరావు, బి .అమిరెడ్డి ,ఎన్ .సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధియే

# టిడిపి ధ్యేయం



పెదకూరపాడు (మేజర్ న్యూస్) : ప్రజా సంక్షేమం, అభివృద్ధియే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు.ఆదివారం మండలంలోని తమ్మవరం గ్రామంలో ఇంటింటికి టిడిపి తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుతున్నాయా,గ్యాస్ సబ్సిడీ వస్తుందా,పిల్లలకు తల్లికి వందనం అమౌంట్ వచ్చాయా తదితర అంశాలపై టిడిపి బృందం అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,బెల్లంకొండ రాంగోపాల్రావు,గల్లా బాబురావు,భాష్యం ఆంజనేయులు,వడ్లమూడి అప్పారావు,సోమవారం నాయకులు షేక్ కరిముల్లా, తమ్మవరం చంద్రబాబు ఇంకా పలువురు పాల్గొన్నారు.



## నులకపేటలో ఘనంగా మొహారం ఉత్సవాలు

తాడేపల్లి .. మేజర్ న్యూస్,(మంగళగిరి ) :నాగులుమీర పీర్ల పంజా కమిటీ ఆధ్వర్యంలో నులకపేట దర్గా వద్ద ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి .శనివారం రాత్రి నులకపేట నాగుల్ మీర పీర్ల పంజా వద్ద ఉరుసు ఉత్సవాలకు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి యం.స్. బేగ్ మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ , తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, గొర్ల వేణుగోపాల్ రెడ్డిముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడారు. పీర్ల పంజా వద్ద గంధం చల్లడం పుష్పగుచ్చాలు సమర్పించడం, ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుంద ని చెప్పారు. ఉరుసు ఉత్సవాలు గ్రామమంతట ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. సుమారు వారం రోజులు పాటు ఉత్సవాలు కొనసాగు తాయని వెల్లడించారు. ఈ ఉత్సవాలలో అగ్నిగుండం చుట్టూ పీర్ల ఊరేగింపులు,నిర్వహించబడతాయని, మండుతున్న బొగ్గులపై నడిచే సాంప్రదాయాన్ని వారు పాటిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు చాంద్ బాషా, ఇలియాజ్,శ్రీను, ఖాసీం సాహెబ్, నాసర్ వలి, దుబాయ్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవత దేశమ్మ తల్లికి పొంగళ్ళు



పెదకూరపాడు (మేజర్ న్యూస్) : మండలంలోని 75 త్యాళ్లూరులో గ్రామదేవత శ్రీదేశమ్మతల్లికి పొంగళ్ళు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.శుక్రవారం చిన్నలు,పెద్దలు అమ్మవారికి వారుపోసారు. ఆదివారం పెదకాపు మరియు కమిటివారు గ్రామం తరపున పొంగలి చేసి అమ్మవారికి నివేదించి,హారతిసమర్పించారు.మధ్యాహ్నం నుండి మేళతాళాలు, భజంత్రీలతో ప్రభను కట్టి మహిళలు సామూహికంగా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని పెదకూరపాడు, పాటిబండ్ల, లింగంగుంట్ల గ్రామాలలోని దేవాలయాల్లో నామస్మరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాలలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్. దుగ్గిరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .అదేవిధంగా పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహమునకు పూల మాలలు వేసి నివాళులు తెలిపారు. తదుపరి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి. నివాళులు తెలిపారు .ఈ కార్యక్రమంలో కేశంనేని శ్రీ అనిత, ఉన్న 0ఝాన్సీ రాణి ,వల్లూరు నరసింహారావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ , చంటి ,పి .బాల బాబు ,నాయుడు బాబురావు ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

### - హరే కృష్ణ నామంతో మారుమోగిన ఆలయాలు

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సరికూరపాడు (మేజర్ న్యూస్): మండలంలోని అన్ని గ్రామాలలో ఏకాదశి పూజలు ఆదివారం ఘనంగా జరిగాయి. పెదకూరపాడు లోని బొమ్మల గుడి రామాలయం,బ్యాంకు రామాలయం,శ్రీ నాగ మల్లేశ్వర స్వామి దేవస్థానము, దాసాంజనేయ దేవస్థానము, లింగంగుంట్ల రామాలయం, చిన్న మక్కెన రామాలయం, పొడపాడు రామాలయం, మూసాపురం, ఖమ్మంపాడు, పరస, జలాల్ పురం, బలుసుపాడు, అబ్బరాజుపాలెం,కాశిపాడు, బుచ్చయ్య పాలెం, హుస్సేన్ నగరం, గారపాడు, లగడపాడు, కన్నెగండ్ల గ్రామాలతో పాటు 75 తాళ్లూరులోని రామాలయం ఆంజనేయస్వామి ఆలయాల వద్ద పెద్ద ఎత్తున ఏకాదశి పూజలు జరిగాయి.భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు విచ్చేసి స్వామివారికి పూజలు నిర్వహించారు.హరే రామ హరే కృష్ణ అనే నామాలతో భజన సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు.హిందువులకు పవిత్రమైన రోజు తొలి ఏకాదశి అయిన సందర్భంగా ప్రతి గృహంలో పొంగళ్ళు నిర్వహించి దేవతా పూజలు జరుపుకొని తరించారు.ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరింప చేశారు.





## పెదకూరపాడులో కుక్కల స్వైర విహారం

పెదకూరపాడు (మేజర్ న్యూస్) : పెదకూరపాడు లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆదివారం పదిమందిని కుక్కలు వెంటపడి కరిచాయి. వారందరూ స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యం పొందుతున్నారు.కుక్కలు పగలు రాత్రి తేడా లేకుండా వీధిలో తిరుగుతున్నాయి. మహిళలు చిన్నపిల్లలు వీటిని చూసి భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో వీధి కుక్కల సమస్యపై అనేకసార్లు గ్రామ పంచాయతీ,ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వాటిపై దృష్టి సారించడం లేదని బాధితులు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీధి కుక్కల భారి నుండి గ్రామ ప్రజల్ని కాపాడండి అంటూ ప్రజా ప్రతినిధులను సంబంధిత అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

## ప్రవర్తన మార్చుకోండి

### - కొత్త పేట సీఐ వీరయ్య చౌదరి



గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ : సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడ కుండా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రవర్తన మార్చుకొని మంచిగా జీవించాలని కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి తెలిపారు. ఆదివారం స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఎటువంటి అల్లర్లకు పాల్పడినా, అసాంఘిక చర్యలకు సహకరించినా ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని హేచ్చరించారు. నిరంతరం తమపై నిఘా ఉంటుందనిపేర్కొన్నారు.కాన్సిలింగ్ లో సీఐ వీరయ్య చౌదరి తో పాటు ఎస్ ఐలు సుబ్బారావు, రమేష్, రహమాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతిలో బిసి ఆత్మగౌరవ భరోసా సభ విజయవంతం!



తిరుపతి, నేటి దినపత్రిక సూర్య : ఆదివారం తిరుపతి ఇందిరా మైదానంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ ఆల్మెన్ రాజు,అంబేద్కర్ పూలే ఫౌండేషన్ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు శ్రీ పరసారత్నం గారి ఆధ్వర్యంలో జరిగిన సభకు ముఖ్య అతిధులుగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు,జిల్లా ఇంచార్జి రెవిన్యూ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు,బీసీ సంక్షేమశాఖ మంత్రి శ్రీ సవిత గార్లు వక్తలుగా జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని సంఘీభావం తెలిపిన బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి.

## మాదకద్రవ్యరహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్

**రాష్ట్ర పోలీస్ ఈగల్ వింగ్ హెడ్, ఐజి ఆకే.రవి కృష్ణ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



మాదకద్రవ్యాలైన నల్లమందు, గంజాయి, కోకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత విద్యార్థులు నిర్వీర్యమైపోతున్నారని రాష్ట్ర ఈగల్ హెడ్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆర్కే రవికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం భారతీయ విద్యా భవన్, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన " డ్రగ్స్ నివారణ - యువతకు అవగాహన" సదస్సుకు హాజరైన ఆకే రవి కృష్ణ ప్రసంగించారు.నేటి సమాజంలో జరుగుతున్న నేరాలలో మత్తు పదార్థాల వలన మాదక ద్రవ్యాల వలన జరుగుతున్న నేరాలు అధికంగా ఉన్నాయని వీటిని అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఈగల్ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసినదని చెప్పారు., మాదకద్రవ్యాల అక్రమ రవాణా , గంజాయి సాగు చేస్తున్న వారి మీద కఠిన చర్యలు తీసుకుని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈగల్ వింగ్ పనిచేస్తుందని ఆకే. రవి కృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్తు పదార్థాలను అధిక శాతం లో వినియోగిస్తున్న వారు ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు ఉండటం దురదృష్టకరమని, దీనిని నివారించే నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వలన కలుగు దుష్పరిణామాలను వివరించడం జరుగుతున్నదని తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను వినియోగించినా, అక్రమ రవాణా చేసిన వారి మీద కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి రామచంద్ర రాజు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు గురవుతున్న యువతలో మార్పు తెచ్చి బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈగల్ వింగ్ హెడ్ ఆకే రవి కృష్ణ ప్రత్యేక చొరవతో శ్రమిస్తున్నారని వారి కృషి అభినందనీయమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఈగల్ వింగ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులలో పరివర్తన తెచ్చేందుకు కృషి చేయనున్నట్లు రాజు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ వింగ్స్ ద్వారా ఇటువంటి సామాజికహిత కార్యక్రమాలను నిర్వహిస్తామని, తద్వారా కళాశాల స్థాయి నుంచే విద్యార్థిని విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి అవకాశం కలుగుతున్నదని తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ విద్యాసంస్థల డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాలను వాడుతున్న వారిలో పురుషుల కన్నా మహిళలు అధికంగా ఉండటం దురదృష్టకరమని, తల్లిదండ్రులు నిరంతరం తమ పిల్లల ప్రవర్తన, అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి క్రమశిక్షణగా మెలుగు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్తు పదార్థలు చాలా సులువుగా అలవాటు అవుతాయని మానటం చాలా కష్టంగా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని ప్రాంతాల్లో కౌన్సిలింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి వారిలో మార్పు వచ్చే విధంగా ప్రయత్నం చేయవలసి ఉన్నదని తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఐజి ఆకే. రవికృష్ణ ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ పోలీస్ వింగ్ ఎస్పీ నగేష్ బాబు, డీఎస్పీ అరవింద్, తెనాలి రెడ్ క్రాస్ చైర్మన్ భానుమతి తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

### వైసీపీ నేతలు మన్నవ సంఘటనను అడ్డుపెట్టుకుని

# నీచ రాజకీయాలు చేస్తున్నారు

- ధ్వజమెత్తిన పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్
- ఇది యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన
- నాగమల్లేశ్వరరావును చంపేందుకు వైసిపి నేతల కుట్ర




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మన్నవ గ్రామ సంఘటనను అడ్డుపెట్టుకొని వైకాపా నేతలు రాజకీయం చేయటం విడ్డూరంగా ఉందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడారు. యాధృచ్ఛికమైన, ఊహించని సంఘటన జరిగితే దీనిని రాద్ధాంతం చేయటం ఏమిటది ఆయన ప్రశ్నించారు. ఈ సంఘటనను అడ్డుపెట్టుకొని పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు వైసిపి ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. దాడి ఘటన జరిగిన టీ స్టాల్ ప్రదేశం వైసీపీకి చెందిన వారిదే.... సంఘటన జరిగిన సమయంలో వీరితో పాటు మరో ముగ్గురు వైసిపి కార్యకర్తలు అక్కడ ఉన్నారని చెప్పారు. సీటీవీ ఫుటేజీలో గొల్ల చౌదరి తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు కూడా కనిపిస్తున్నారు... ఆ సమయంలో వాళ్లు అక్కడ ఎందుకు ఉన్నారు.. మాట మాట పెరిగిన సందర్భంలోనే యాదృచ్ఛికంగానే ఈ ఘటన చోటు చేసుకుంది.. వాస్తవాలను దాచిపెట్టి కేవలం టిడిపికి చెందినవారు ఉన్నారని పోలీసులకు సమాచారం ఎవరిచ్చారని ధూళిపాళ్ళ నరేంద్ర. ప్రశ్నించారు. పోలీసు అంబులెన్స్ ను కాదని ఆటోలో వైసిపి నాయకురాలకు చెందిన ఆసుపత్రిలో చేర్పించారు... దాడి జరిగిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లకుండా, వైసిపి నాయకురాలు ఆసుపత్రికి ఎందుకు తీసుకువెళ్లారు?.. అది ప్రశ్నించారు. పరిస్థితి విషమంగా ఉందనే వాతావరణం సృష్టించడానికి, రాజకీయంగా లబ్ధి పొందేందుకు అతనికి సరైన వైద్యం అందకుండా చేసి అతని పరిస్థితి విషమంగా మార్చారని ధూళిపాళ్ల ఆరోపించారు. దీన్నిబట్టి చూస్తే వైసీపీ నేతలు ఎంత నీచ రాజకీయాలకు. చేస్తున్నారో తెలుస్తోందన్నారు. ఈ ఘటనే ఉదాహరణ. అన్నారు. అంబటి సోదరులతో పాటు, వైసీపీలోని పలువురు నేతల ఆరోపణలు చూస్తే ఏదో విధంగా టిడిపి నేతలను ఈ ఘటనలో ఇరికించాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలన్న కుట్ర కనిపిస్తోందన్నారు. 25 ఏళ్ల తన శాసనసభ సభ్యుని ప్రయాణంలో పొన్నూరు నియోజకవర్గంలో రాజకీయ కక్షలు తగ్గిపోయాయి... వైసిపి ఎమ్మెల్యే గెలిచిన నాటి నుంచి పొన్నూరులో అరాచకాలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పొన్నూరులో టిడిపి నేత బండ్లమూడి బాబురావు పై వైసీపీ నేతలు తీవ్రంగా దాడి చేశారు.. ఆరోజు కనీసం వైసిపి ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు.. ఫిర్యాదు చేసినప్పటికీ ఒకర్ని కూడా అరెస్టు చేయలేదు. 2019 -24 మధ్య వైసిపి అక్రమాలకు ఎదురు నిలబడినందుకు టిడిపి నేత బండ్లమూడి బాబురావు కుటుంబం మీద 9 కేసుల నమోదు చేశారు.. అదే మన్నవ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తల మీద 20 కేసులు నమోదు చేశారు.. టిడిపి కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులపై 26 రిట్ పిటిషన్లను హైకోర్టులో ఫైల్ చేశారన్నారు. 2019 నుండి 24 వరకు వైసిపి కార్యకర్తలు దాడులు చేయటంతో పాటు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ చెలరేగిపోయారు. వైసిపి చెందిన ఐదుగురు కార్యకర్తలు, దాడికి గురైన నాగమల్లేశ్వరరావు తో సహా ఘటన ప్రదేశంలో ఆ సమయంలో ఎందుకు ఉన్నారో పోలీసులు దర్యాప్తులో తేల్చాల్సి ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి కారు కింద మనిషి పడి చనిపోతే అతను తీసి పక్కన పడేసి, చనిపోయిన వ్యక్తి భార్యను తీసుకువచ్చి ఆమె చేత ఆంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పించే ప్రయత్నం చూస్తుంటే వీరి నేరచరిత్ర ఏమిటో అర్థమవుతోందన్నారు. మనుషుల్ని చంపి ప్రజల్లో తాము ఉత్తములుగా చెప్పుకునే చరిత్ర వైసిపి వాళ్లది.. ఆసుపత్రిలో నాగమల్లేశ్వరరావు ఏదో విధంగా చనిపోయేలా చేసి అతని మరణాన్ని తమపై తోసే కుట్ర జరుగుతోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు... దీని మీద పోలీస్ లు తక్షణమే సమగ్ర విచారణ. జరిపించాలన్నారు. అంబటి సోదరులతోపాటు వైసీపీలోని కొంతమంది నేతలు ఊర కుక్కల్లా మొరుగుతున్నారు... గతంలో వైసీపీ ప్రభుత్వంలో వ్యవహరించిన విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించి ఉంటే ఈరోజు అంబటి రాంబాబు , పేర్ని నాని వంటి వారు బయట తిరిగేవాళ్లు కాదన్నారు. నా మీద అనేక తప్పుడు కేసులు పెట్టారు... మా కార్యకర్తలను గత ఐదేళ్ల కాలంలో అనేక ఇబ్బందులకు గురి చేశారు... ఇంత చేసినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కక్ష సాధింపులకు పాల్పడలేదని ధూళిపాళ్ల చెప్పారు. వైసిపి ప్రభుత్వ హయాంలో కొండముదిలో టిడిపి కార్యకర్తల ఇళ్లను వైసిపి కార్యకర్తలు తగులు పెట్టారు... అరాచకం సృష్టించారు.. పొన్నూరు పట్టణంలో కొంతమంది నేతలను అడ్డం పెట్టుకొని గంజాయి వ్యాపారం చేశారు... యువతను గంజాయికి బానిసలుగా చేసి వాళ్ల చుట్టూ తిప్పుకున్నారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి, అప్పిరెడ్డి, అంబటి రాంబాబు, అంబటి మురళి వంటి మేధావులంతా కలసి దాడిలో గాయపడ్డ నాగమల్లేశ్వరరావుకు మెరుగైన వైద్యం అందకుండా చేసి, ఏదో విధంగా చనిపోయేలా చేయటం ద్వారా అల్లర్లు సృష్టించాలన్న కుట్ర చేస్తున్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆరోపించారు.

# ఎస్సీ ఫస్ట్ ఇంటర్ విద్యార్థులు అలెర్ట్

**- తల్లికి వందనం నమోదుకు నేడే ఆఖరు**




**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య**

ఏపీలో ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం కింద ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు కీలక గడువు సమీపిస్తోంది. ఈ పథకం ద్వారా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో రూ. 13,000 జమ చేయనున్నారు, అయితే ఈ సౌలభ్యం పొందేందుకు జూలై 7న చివరి తేదీగా నిర్ణయించారు.

**పథకం వివరాలు**

'తల్లికి వందనం' పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా, విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో అమలవుతోంది. ఈ పథకం కింద, ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి రూ. 15,000 ఆర్థిక సహాయం అందిస్తారు, ఇందులో రూ. 13,000 తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయగా, రూ.2,000 పాఠశాలల అభివృద్ధి కోసం కలెక్టర్ల ఖాతాలకు బదిలీ చేయబడతాయి.

**ఎస్సీ విద్యార్థులకు ప్రత్యేక గడువు**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు ఈ పథకం ప్రయోజనం పొందేందుకు, విద్యార్థి పేరిట పోస్టల్ బ్యాంకు ఖాతా తెరిచి, దానిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ)తో అనుసంధానం చేయాలి. ఈ ఖాతా వివరాలను సంబంధిత గ్రామ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్‌కు జూలై 7లోగా అందజేయాలి. ఈ ప్రక్రియ పూర్తి చేసిన వారి ఖాతాల్లో జూలై 10న నిధులు జమ చేయబడతాయని ప్రభుత్వం ప్రకటించింది.

**ప్రభుత్వ చొరవ**

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేశారు. రెండో విడతలో ఒకటో తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నిధులు విడుదల చేయనున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో 5.5 లక్షల మంది, ఇంటర్ మొదటి సంవత్సరంలో 4.7 లక్షల మంది విద్యార్థులు చేరినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. తల్లికి వందనం పథకం విద్యా రంగంలో ఆర్థిక అడ్డంకులను తొలగించి, పేద విద్యార్థులకు అవకాశం కల్పిస్తోంది. అయితే ఎస్సీ విద్యార్థుల కోసం ప్రత్యేక గడువు నిర్ణయించడం, ఈ సమాజ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు సూచిస్తోంది. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ పథకం ద్వారా విద్యా సంవత్సరం 2025-26లో లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుంది.